TGTEL/26/A7716

ఉద్యమ పోరు

UDYAMA PORU

ప్రతి పదం.. పోరాట కదం..

వరంగల్ | సంపుటి : 1 | సంచిక : 34 | ఆదివారం | 25.10.2026 | పేజీలు : 8 | వెల : 3 /- | ఎడిటర్ - బండారి సుమంత్

ముంబైలో టెర్రర్ కలకలం..

జైషే మహ్మద్‌తో సంబంధాలపై రాపిడో రైడర్ అరెస్ట్

- ముంబైలో జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థతో సంబంధాల ఆరోపణలపై ఒకరి అరెస్ట్
- రాపిడో రైడర్‌గా పనిచేస్తున్న 33 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకున్న మహారాష్ట్ర ఏటీఎస్
- సోషల్ మీడియా ద్వారా మసూద్ అజార్ ప్రసంగాలను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు
- పాక్ మద్దతు ఉన్న టెలిగ్రామ్ ఛానల్‌లో నిందితుడు సభ్యుడిగా ఉన్నట్లు గుర్తింపు

2

అభిజిత్ దీప్కేపై.. బెర్లిన్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

- భారత్‌లో ప్రతిభా-వంతులను ఆకర్షించే విధానాలకు దీప్కే వంటి వారు అడ్డు-పడతారని వ్యాఖ్య
- వాతావరణ సంక్షోభానికి అభివృద్ధి చెందిన దేశాలే కారణమంటూ యూరప్‌ను నిలదీత
- యూరప్ కార్బన్ పన్ను విధానం వారి జీవన వ్యయాన్నే పెంచుతుందని హెచ్చరిక

2

సీఎం విజయ్ కీలక నిర్ణయం.. ప్రశంసించిన కేంద్రం!

- తమిళనాడు సీఎం విజయ్ ప్రభుత్వానికి కేంద్ర మంత్రి ప్రశంసలు
- చెన్నై విమానాశ్రయంలో ఏటీఎఫ్ వ్యాట్ 29 నుంచి 16 శాతానికి తగ్గింపు
- ఇతర విమానాశ్రయాల్లో వ్యాట్ 29 శాతం నుంచి ఒక శాతానికి తగ్గింపు

2

‘ఫ్రీ కశ్మీర్’ నినాదాల కలకలం..

జామియా మిలియా యూనివర్సిటీలో ఉద్రిక్తత

- తదుపరి ఆదేశాలు వచ్చే వరకు జామియాలో ఆన్‌లైన్ తరగతులు
- ‘ఫ్రీ కశ్మీర్’, ‘ఫ్రీ షర్జీల్ ఇమామ్’ నినాదాలతో వివాదం
- నినాదాలు రాసినవారిని గుర్తిస్తున్న యూనివర్సిటీ యాజమాన్యం
- విద్యార్థుల సంఘం పునరుద్ధరణ, ఎన్నికల షెడ్యూల్ కోసం నిరసన
- నినాదాలతో తమకు సంబంధం లేదని నిరసనకారులు స్పష్టీకరణ

2

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

- కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష
- నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం
- కేంద్ర అధికారులతో సమన్వయం పెంచుకోవాలని సూచన
- అవసరమైతే కేంద్ర కార్యదర్శులతో తానే చర్చిస్తానని వెల్లడి

- అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు

ఉద్యమపోరు, హైదరాబాద్ : కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ...

2

హైదరాబాద్‌కు నీటి గండం.. పొదుపుగా వాడాలంటూ లౌడ్‌స్పీకర్లతో ప్రచారం

- ఎల్‌నినో ప్రభావంతో హైదరాబాద్‌లో తీవ్ర నీటి కొరత
- నీటి వృధాను అరికట్టాలని లౌడ్‌స్పీకర్లతో ప్రచారం
- రాష్ట్రంలో 27 శాతం తక్కువ వర్షపాతం నమోదు
- తాగునీటి సరఫరాకే తొలి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం

ఉద్యమపోరు, హైదరాబాద్: హైదరాబాద్ నగరాన్ని తీవ్ర నీటి సంక్షోభం ఆందోళనకు గురిచేస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం తగ్గడం, రిజర్వాయర్లలో నీటిమట్టాలు గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. తాగునీటి సరఫరాపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుండటంతో, నీటిని పొదుపుగా వాడుకోవాలని నగరంలోని రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాయి. మణికొండలోని పంచవటి సాయి లక్ష్మి కాలనీలో ఒక వ్యక్తి సైకిల్‌పై లౌడ్‌స్పీకర్‌తో అవగాహన కల్పిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కార్లు, సెల్లార్లు, రోడ్లు, టెర్రస్‌లు శుభ్రం చేసేందుకు కుళాయి లేదా బోర్ నీటిని వృథా చేయవద్దని ఆయన నినదిస్తున్న తీరు, నగరంలో నెలకొన్న నీటి ఎద్దడి తీవ్రతను కళ్లకు కడుతోంది. రాష్ట్రంలో నెలకొన్న ఈ క్లిష్ట పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అంగీకరించింది. ఈ ఏడాది సాధారణం కంటే 27 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా రాష్ట్రంలోని 621 మండలాలకు గాను 324 మండలాల్లో భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోయాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. కొన్ని రిజర్వాయర్లలో నీటి నిల్వలు 20 శాతం కంటే తక్కువకు చేరుకున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తెలిపారు. ప్రస్తుత తరుణంలో సాగునీటి కంటే ప్రజలు, పశువులు, ఇతర జీవరాశుల తాగునీటి అవసరాలకే ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను..

- బంగాళాఖాతంలో వాయుగుండం.. అతి తీవ్ర తుపానుగా మారే సూచన
- అక్టోబర్ 28న ఏపీ తీరాన్ని తాకవచ్చని అంచనా
- బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం

2

రూ.500 కోట్ల ఆడియో కలకలం.. మహారాష్ట్ర మిత్రపక్షాల్లో మాటల మంటలు!

- ఆడియో క్లిప్ విడుదల చేసిన మరాఠా ఉద్యమ నేత జారంగే పాటిల్
- బీజేపీ నుంచి రూ.500 కోట్లు అందాయన్న ఆరోపణలతో దుమారం
- మిత్రపక్షాలు బీజేపీ, శివసేన మధ్య తీవ్రమైన మాటల యుద్ధం
- సీఎం షిండేను బీజేపీలోని కొందరు టార్గెట్ చేస్తున్నారన్న శివసేన నేత

2

ఓటు తొలగించారని ఒక్కరూ ఫిర్యాదు చేయలేదు..

ఆధారాలు ఉంటే చూపండి : రేవంత్‌కు బీజేపీ సవాల్

- ఓట్ల తొలగింపు పేదలకు వ్యతిరేకంగా బీజేపీ పన్నిన కుట్ర అని సీఎం ఆరోపణ
- ఆరోపణలకు ఆధారాలు చూపాలని రేవంత్ రెడ్డికి బీజేపీ సవాల్
- 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' పేరుతో పాదయాత్రలకు సిద్ధమైన బీజేపీ

2

బషీర్‌బాగ్‌లో రాముడి విగ్రహం తొలగింపు.. బందోబస్తు మధ్య తరలింపు

- హైదరాబాద్ బషీర్‌బాగ్ చౌరస్తాలో రాముడి విగ్రహం తొలగింపు
- విజయదశమి నాడు హిందూ సంఘాలు ఏర్పాటు చేసిన విగ్రహం
- అనుమతులు లేవంటూ ఎంబీటీ నేతల అభ్యంతరం
- పేరు మార్పు వివాదం నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు

ఉద్యమపోరు, హైదరాబాద్: హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీరాముడి విగ్రహాన్ని శనివారం అధికారులు తొలగించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రతిష్ఠించిన ఈ విగ్రహం చుట్టూ పేరు మార్పు వివాదం నెలకొనడంతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విశ్వహిందూ పరిషత్‌తో అనుబంధం ఉన్న భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా. రావినూతల శశిధర్ ఆధ్వర్యంలో ఈ ....

2

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

- అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి.. భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

సీఎం విజయ్ కీలక నిర్ణయం.. ప్రశంసించిన కేంద్రం!

మొదటిపేజీ తరువాయి.. తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వానికి కేంద్రం నుంచి ప్రశంసలు లభించాయి. రాష్ట్రంలోని విమానాశ్రయాల్లో విమాన ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతించారు. విమాన ప్రయాణాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. పెరుగుతున్న ముడి చమురు ధరల నేపథ్యంలో విమానయాన సంస్థలకు ఈ నిర్ణయం కొంత ఊరటనివ్వనుంది. తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం.. చెన్నై విమానాశ్రయంలో విమాన ఇంధనం (ఏటీఎఫ్)పై వ్యాట్‌ను ప్రస్తుతం ఉన్న 29 శాతం నుంచి 16 శాతానికి తగ్గించారు. రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయాల్లో ఈ పన్నును 29 శాతం నుంచి కేవలం ఒక శాతానికి తగ్గించారు. ఈ నిర్ణయం నవంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. 2027 అక్టోబర్ 31 వరకు ఈ పన్ను రాయితీ కొనసాగుతుంది. రాష్ట్రంలోని నగరాల మధ్య విమాన సర్వీసులను పెంచడం, విమానయాన సంస్థల నిర్వహణ ఖర్చులను తగ్గించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలు. ఈ నిర్ణయంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. విమాన ఇంధనంపై వ్యాట్ తగ్గింపు విమానయాన రంగానికి స్వాగతించదగిన చర్య అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి విజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. విమాన ప్రయాణాన్ని మరింత చౌకగా మార్చేందుకు కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రయాణికుల ప్రయోజనాలే ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని అన్నారు. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కూడా తమిళనాడు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ముఖ్యమంత్రి విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపింది. ఇలాంటి చర్యలతో విమాన మార్గాల అనుసంధానం మెరుగుపడుతుందని, రాష్ట్రంలో పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొంది. విమానయాన రంగం మరింత బలోపేతం కావడానికి, విమాన ప్రయాణం ఎక్కువ మందికి అందుబాటులోకి రావడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదపడతాయని అభిప్రాయపడింది. తమిళనాడులో విమాన ఇంధనంపై అధిక పన్నుల కారణంగా కొత్త విమాన సర్వీసులను ప్రారంభించేందుకు విమానయాన సంస్థలు ఆసక్తి చూపడం లేదన్న అభిప్రాయాలు గతంలో వ్యక్తమయ్యాయి.

ముంబైలో టెర్రర్ కలకలం.. జైషే మహ్మద్‌తో సంబంధాలపై రాపిడో రైడర్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి.. ముంబై మహానగరంలో ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (JeM)తో సంబంధాలున్నాయనే ఆరోపణలపై మహారాష్ట్ర 'ఉగ్రవాద నిరోధక దళం' (ఏటీఎస్) ఒక వ్యక్తిని అరెస్ట్ చేసింది. రాపిడో బైక్ రైడర్‌గా పనిచేస్తున్న 33 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. ఏటీఎస్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితుడిని మహ్మద్ హసన్ అబు సర్మాద్ అక్తర్‌గా గుర్తించారు. ఇతడు బీహార్‌కు చెందినవాడు అయినప్పటికీ, గత పదేళ్లుగా ముంబైలోనే నివసిస్తున్నాడు. నగరంలో రాపిడో రైడర్‌గా పనిచేస్తూ, అదనంగా పెర్ఫ్యూమ్‌లు కూడా అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. ఏటీఎస్ కాలాచౌకీ యూనిట్‌కు అందిన పక్కా సమాచారంతో మాహిమ్ మెట్రో స్టేషన్ సమీపంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం మాహిమ్ పోలీసులకు అప్పగించారు. అక్తర్‌పై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఇతడు సోషల్ మీడియా, మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేసినట్లు ఏటీఎస్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ముఖ్యంగా జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ రెచ్చగొట్టే ప్రసంగాల ఆడియో క్లిప్‌లను ఓ టెలిగ్రామ్ గ్రూప్‌లో అప్‌లోడ్ చేసి సర్క్యులేట్ చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో పాటు పాకిస్థాన్ మద్దతు ఉన్న ఓ తీవ్రవాద టెలిగ్రామ్ ఛానల్‌లో కూడా ఇతడు సభ్యుడిగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో నిందితుడిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 196(1) (వివిధ వర్గాల మధ్య విద్వేషాలను ప్రోత్సహించడం) కింద కేసు నమోదు చేశారు. పోలీసులు అతని డిజిటల్ పరికరాలను (మొబైల్ ఫోన్, ఇతర గ్యాడ్జెట్లు) స్వాధీనం చేసుకుని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

బషీర్‌బాగ్‌లో రాముడి విగ్రహం తొలగింపు..

- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్

మొదటిపేజీ తరువాయి.. విగ్రహాన్ని కూడలిలోని అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, బషీర్‌బాగ్‌ను ఇకపై "శ్రీరామ్ చౌక్"గా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిణామం నగరంలో రాజకీయ వివాదానికి దారితీసింది. విగ్రహ ఏర్పాటు, పేరు మార్పు ప్రతిపాదనపై మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ లేదా నగర పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ఆ పార్టీ అధికార ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్ ప్రశ్నించారు. కూడలి పేరు మార్పుపై ప్రకటనలు వస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి ఏవైనా అధికారిక ప్రతిపాదనలు ఉన్నాయా అని ఆయన స్పష్టత కోరారు. అభ్యంతరాలు వ్యక్తమై వివాదం తీవ్రతరం కావడంతో అధికారులు రంగంలోకి దిగారు. శనివారం ఉదయం ఆలయ సిబ్బంది క్రేన్ సహాయంతో శ్రీరాముడి విగ్రహాన్ని జాగ్రత్తగా తొలగించి లారీలోకి తరలించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని పోలీసులు దగ్గరుండి పర్యవేక్షించారు. సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

అభిజిత్ దీప్కేపై.. బెర్లిన్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి.. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తన జర్మనీ పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. బెర్లిన్‌లో భారతీయ విద్యార్థులతో ముచ్చటించిన ఆయన, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేను ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అదే సమయంలో, వాతావరణ మార్పుల అంశంలో యూరప్ దేశాల వైఖరిని ఆయన గట్టిగా నిలదీశారు. విదేశాల్లో ఉన్న భారతీయ ప్రతిభావంతులను తిరిగి స్వదేశానికి ఆకర్షించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై బెర్లిన్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థులతో గోయల్ చర్చించారు. ఈ సందర్భంగా చైనా అనుసరిస్తున్న విధానాలను ప్రస్తావిస్తూ, "ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా భారతీయ ప్రతిభ కనిపిస్తుంది. వారిని తిరిగి ఎలా ఆకర్షించాలనే దానిపై దృష్టి సారించాలి. అయితే, ఈ ప్రక్రియలో నిధుల దుర్వినియోగం జరగకుండా జాగ్రత్త వహించాలి. చైనాలో అక్రమాలు జరిగితే మనుషులు మాయమవుతారు, అదే మన దేశంలో జరిగితే మంత్రిగా నేనే మాయమైపోతాను" అంటూ చమత్కరించారు. భారత్‌లోనూ చైనా తరహా కార్యక్రమాలను అమలు చేస్తారా? అని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ "అది మంచి ఆలోచనే, కానీ అక్కడి నియంతృత్వానికి, ప్రజాస్వామ్యానికి మధ్య వ్యత్యాసం కనిపిస్తుంది. మనం అటువంటి పథకాలను ప్రవేశపెడితే, విద్యార్థులకు నిధులు, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనంటూ అభిజిత్ దీప్కే వంటి వారు విమర్శలు చేస్తూ మెదళ్లను పాడుచేస్తారు. అందుకే మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అనుగుణంగా విధానాలను రూపొందించుకోవాలి" అని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్, ఓటర్ల జాబితా తారుమారు ఆరోపణలపై అభిజిత్ దీప్కే నేతృత్వంలోని సీజేపీ ఇటీవల నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, భారతీయ విద్యార్థులు తమ మాతృభూమికి తిరిగి వచ్చి దేశ సేవలో భాగస్వాములు కావాలని గోయల్ పిలుపునిచ్చారు. "మిమ్మల్ని తిరిగి దేశానికి రప్పించాలని మేము ఆకాంక్షిస్తున్నాం. ఇది కేవలం ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, ఇది మీ మాతృభూమి. మీ జీవితంలో కొంత సమయాన్ని దేశం కోసం కేటాయించండి" అని ఆయన కోరారు. తన పర్యటనలో భాగంగా 'బెర్లిన్ గ్లోబల్ డైలాగ్ 2026' సదస్సులో పాల్గొన్న గోయల్, వాతావరణ మార్పుల విషయంలో అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతను గుర్తుచేశారు. "ప్రస్తుత పర్యావరణ సంక్షోభానికి అసలు కారకులు ఎవరు? ఓజోన్ పొరకు నష్టం కలిగించింది ఎవరు?" అని ఆయన ప్రశ్నించారు. ప్రపంచ జనాభాలో భారత్ వాటా 17 శాతంగా ఉన్నప్పటికీ, కర్బన ఉద్గారాల్లో మన దేశ వాటా 3 శాతం కంటే తక్కువేనని, అదే తక్కువ జనాభా కలిగిన ఐరోపా దేశాల వాటా మాత్రం చాలా అధికంగా ఉందని స్పష్టం చేశారు.

'ఫ్రీ కశ్మీర్' నినాదాల కలకలం.. జామియా మిలియా యూనివర్సిటీలో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి.. ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన, 'ఫ్రీ కశ్మీర్' నినాదాల వివాదం నేపథ్యంలో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు అన్ని కోర్సుల తరగతులను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ఆదేశించింది. క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్టోబర్ 24న విడుదల చేసిన నోటీసులో పేర్కొంది. విద్యార్థుల సంఘాన్ని పునరుద్ధరించాలని, 2026–27 విద్యా సంవత్సరానికి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 12 నుంచి కొందరు విద్యార్థులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ ఆందోళన కొనసాగుతున్న సమయంలో యూనివర్సిటీ గోడలపై 'ఫ్రీ కశ్మీర్', 'ఫ్రీ షర్జీల్ ఇమామ్' వంటి నినాదాలు కనిపించడం వివాదానికి దారితీసింది. ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, వీసీకి వ్యతిరేకంగా కూడా రాతలు కనిపించాయి. యూనివర్సిటీ యాజమాన్యం ఈ నినాదాలను తీవ్రంగా ఖండించింది. వాటిని ఎవరు రాశారో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఓ అధికారి తెలిపారు. నినాదాలను తొలగించడంతో పాటు, కొన్ని చోట్ల సీసీటీవీ కెమెరాల వైర్లు దెబ్బతిన్నట్లు కూడా అధికారులు గుర్తించినట్లు సమాచారం. క్యాంపస్ బయట పోలీసులు మోహరించగా, లోపల భద్రతను కట్టుదిట్టం చేశారు.అయితే, నిరసనలో పాల్గొంటున్న విద్యార్థులు ఈ నినాదాలతో తమకు సంబంధం లేదని చెబుతున్నారు. విద్యార్థుల సంఘం పునరుద్ధరణ, ఎన్నికల తేదీల ప్రకటనే తమ ప్రధాన డిమాండ్లని స్పష్టం చేస్తున్నారు. 2006లో విద్యార్థుల సంఘం రద్దయినప్పటి నుంచి ఎన్నికలు జరగలేదు. యూనివర్సిటీ తాజాగా సంఘం రాజ్యాంగాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, డిసెంబర్ 20లోగా ముసాయిదా సమర్పించాలన్న నిర్ణయం ఎన్నికలను మరింత ఆలస్యం చేస్తుందని విద్యార్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

ఓటు తొలగించారని ఒక్కరూ ఫిర్యాదు చేయలేదు.. ఆధారాలు ఉంటే చూపండి

: రేవంత్‌కు బీజేపీ సవాల్

మొదటిపేజీ తరువాయి.. తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. తమ ఓటును తొలగించారని రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఓటరు కూడా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయలేదని, కానీ కాంగ్రెస్ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు, మహిళల ఓట్లను తొలగించి ఎన్నికల్లో గెలవాలని బీజేపీ కుట్ర పన్నుతోందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, లేనివారు అంటూ రెండు రకాల పౌరులను సృష్టిస్తున్నారని, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలోనూ బీజేపీ ఇదే పద్ధతిని అనుసరించిందని ఆయన విమర్శించారు. ఈ ఆరోపణలపై శుక్రవారం రాంచందర్ రావు స్పందిస్తూ, "ఇప్పటివరకు ఒక్క ఓటరు కూడా తన ఓటు పోయిందని చెప్పలేదు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాత్రమే వీధుల్లోకి వచ్చి ఓట్లు తొలగించారని అరుస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు తమ ఆరోపణలకు ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. ఓట్ల తొలగింపు అంశంపై నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసనలో ఆ పార్టీ నేతలు పాల్గొంటుండడాన్ని కూడా రాంచందర్ రావు తప్పుబట్టారు. దీనికి ప్రతిగా, 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకానికి వ్యతిరేకంగా పోరాడండి' అనే నినాదంతో బీజేపీ పాదయాత్రలు నిర్వహిస్తుందని ప్రకటించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ యాత్ర ప్రారంభమై, ఆ తర్వాత సిద్దిపేట, కరీంనగర్‌లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, బీజేపీ మధ్య ఓటర్ల జాబితా సవరణ అంశం తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. భారీ ఎత్తున ఓట్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా, ఇది కేవలం నకిలీ, డూప్లికేట్, మరణించిన ఓటర్లను గుర్తించి తొలగించేందుకు ఎన్నికల సంఘం చేపట్టే సాధారణ ప్రక్రియేనని బీజేపీ వాదిస్తోంది.

రూ.500 కోట్ల ఆడియో కలకలం.. మహారాష్ట్ర మిత్రపక్షాల్లో మాటల మంటలు!

మొదటిపేజీ తరువాయి.. మహారాష్ట్ర అధికార కూటమిలో ఓ ఆడియో క్లిప్ తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ నేత మనోజ్ జారంగే పాటిల్‌కు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి రూ. 500 కోట్లు అందినట్లు ఆరోపణలు రావడంతో మిత్రపక్షాలైన బీజేపీ, ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఈ డబ్బును ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడైన ఎంపీ శ్రీకాంత్ షిండే ద్వారా చేరవేశారని ఆ ఆడియోలో ఉండటం వివాదాన్ని మరింత రాజేసింది. గురువారం జాల్నాలో జరిగిన ప్రెస్ మీట్‌లో మనోజ్ జారంగే పాటిల్ ఈ ఆడియో క్లిప్‌ను బయటపెట్టారు. అందులో గుర్తు తెలియని మహిళ మాట్లాడుతూ 'శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే ద్వారా బీజేపీ పంపిన రూ. 500 కోట్లు ఆయనకు అందాయి' అని పేర్కొంది. అయితే, దీనిని జారంగే ఖండించారు. తాను ఎలాంటి డబ్బు తీసుకోలేదని స్పష్టం చేశారు. తనను గానీ, మరాఠా ఉద్యమాన్ని గానీ అప్రతిష్ఠపాలు చేసేందుకే ఈ క్లిప్ సృష్టించారని ఆరోపించారు. ఈ ఆడియో క్లిప్ ప్రామాణికత ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ ఆరోపణలను ఏక్‌నాథ్ షిండే, శ్రీకాంత్ షిండే తీవ్రంగా ఖండించారు. "నేను 500 కోట్లు ఇవ్వలేదు, తీసుకోలేదు" అని ఉప ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు. మరోవైపు, శ్రీకాంత్ షిండే వ్యంగ్యంగా స్పందిస్తూ.. అంత పెద్ద మొత్తంలో డబ్బు ఎక్కడుందో తానే వెతుకుతున్నానని, అంత భారీ నగదును తరలించడం ఎంత కష్టమో ఆలోచించాలని అన్నారు. ఈ వివాదం మరో మలుపు తీసుకుంది. శివసేన సీనియర్ నేత రామ్‌దాస్ కదమ్ సంచలన ఆరోపణలు చేశారు. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను రాజకీయంగా దెబ్బతీసేందుకు బీజేపీలోని కొందరు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్సీలు ప్రవీణ్ దారేకర్, ప్రసాద్ లాడ్‌లను ప్రస్తావిస్తూ, జారంగే పాటిల్‌తో లాడ్ ఉన్న ఫొటోలను ప్రదర్శించారు. అయితే, బీజేపీ నేతలు ఈ ఆరోపణలను ఖండించారు. వివాదం ముదరడంతో శివసేన ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌ను కలిసింది. అనంతరం, ఫడ్నవీస్ ఈ ఆడియో క్లిప్‌పై ఫోరెన్సిక్ విచారణకు ఆదేశించారు. మరోవైపు, ఈ వ్యవహారంపై దర్యాప్తు జరపాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు శివసేన లేఖ రాసింది.

వస్తోంది తుపాను కాదు.. అతి తీవ్ర తుపాను..

మొదటిపేజీ తరువాయి.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వరుసగా రెండో రోజూ బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపింది. ఫుకెట్ - కోల్‌కతా ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్లు ఒక సందేశం కనిపించడంతో శనివారం అధికారులు, ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. ఫుకెట్ నుంచి వచ్చిన విమానం కోల్‌కతాలో సురక్షితంగా ల్యాండ్ అయిన అనంతరం, విమానంలోని టాయ్‌లెట్‌ను శుభ్రం చేస్తుండగా అద్దంపై చేతిరాతతో ఉన్న బాంబు బెదిరింపు నోట్‌ను క్యాబిన్ సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రంగంలోకి దిగిన భద్రతా దళాలు తక్షణమే ప్రయాణికులందరినీ విమానం నుంచి సురక్షితంగా దించివేశాయి. అనంతరం విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించి, సీఐఎస్ఎఫ్, బాంబ్ స్క్వాడ్, ఎయిర్‌పోర్ట్ పోలీసులు సంయుక్తంగా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. గంటల తరబడి సాగిన ఈ సోదాల్లో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు గానీ, పేలుడు పదార్థాలు గానీ లభించలేదని అధికారులు ధ్రువీకరించారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే గుర్తుతెలియని వ్యక్తులు ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని వారు అనుమానిస్తున్నారు. కాగా, శుక్రవారం కూడా విమానాశ్రయ ప్రాంగణంలోని మహిళల వాష్‌రూమ్‌లో ఇలాంటిదే ఒక బెదిరింపు లేఖ లభించింది. అయితే ఆ ఘటనలో కూడా అది బూటకపు బెదిరింపుగానే తేలింది. కేవలం 24 గంటల వ్యవధిలోనే రెండుసార్లు ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడంతో విమానాశ్రయ అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రయాణికుల జాబితాను, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ బెదిరింపు నోట్ రాసిన వ్యక్తిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

ఉద్యమ పోరు
TGTEL/26/A7716
ప్రతి పదం పోరాట కదం
ఆదివారం 25.10.2026

జాతీయ మానవ హక్కుల సంఘం నర్సంపేట నియోజకవర్గ కార్యదర్శిగా గంపకమల్ నియామకం

- నర్సంపేట మున్సిపాలిటీ అధ్యక్షులుగా సంగినేని లకన్ కుమార్

ఉద్యమపోరు, నర్సంపేట, అక్టోబర్ 24 : జాతీయ మానవ హక్కుల సంఘం నర్సంపేట నియోజకవర్గ కార్యదర్శిగా గంపకమల్, నర్సంపేట మున్సిపాలిటీ అధ్యక్షులుగా సంగినేని లకన్ కుమార్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గంగుల అశోక్, నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు మచ్చిక రాజు గౌడ్ నూతనంగా నియమితు లైన వారికి నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా గంపక మల్, సంగినేని లకన్ కుమార్ మాట్లాడుతూ.. జాతీయ మానవ హక్కుల సంఘం బాధితుల పక్షాన నిలబడి, వారికి న్యాయం జరిగేలా నిస్వార్థంగా పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహించడం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వంటి అంశాలపై చట్టపరిధిలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు.న్యాయం కోసం తమను ఆశ్రయించే బాధితులకు సంస్థ తరఫున తగిన న్యాయ సలహాలు అందించి, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచే స్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు, బీసీ

పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన గంపకమల్, సంగినేని లకన్ కుమార్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

NHM ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- వారు చేస్తున్నా సమ్మె కు BRTU సంపూర్ణ మద్దతు
- BRTU జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

ఉద్యమపోరు, హన్మకొండ,అక్టోబర్ 24 : నేషనల్ హెల్త్ మిషన్ (NHM) లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఈరోజు వారికి మద్దతుగా BRTU జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షు రాలు కలువాల లలిత జిల్లా కార్యదర్శి గోలి సంధ్య ధర్నా లో కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా BRTU జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని 12 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా 17 విభాగాలలో పనిచేస్తున్న 17వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందిం చకపోవడం దారుణమని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అప్పటివరకు పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని చెప్పి మూడు సంవత్సరాలు గడిచిన ఆ ప్రయత్నాలు లేదని ఆవేదన వ్యక్తం చేశారు 90 శాతం పేద మధ్యతరగతి ప్రజలకు వీరి ద్వారానే వైద్యం అందుతున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గత కొన్ని నెలల నుండి రాష్ట్రంలో ప్రత్యక్షంగా ఎక్కడ అమ్మబడటం లేదని ప్రజా వైద్య పైన ఈ ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యం ఉందో దీనిని బట్టే అర్థమవుతుందని అన్నారు వీరు చేస్తున్న సమ్మెకు సంపూర్ణమస్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో

ఆశాల యూనియన్ జిల్లా నాయకులు తంగేళ్ల సుజాత పిట్టల శ్రీలత సృజన ,మాధవి తదితరులు పాల్గొన్నారు

ఈర్వతండా అంగన్‌వాడీలో ఘనంగా “అన్నప్రాసనలు, E.C.C.E. డే” కార్యక్రమాలు.

ఉద్యమపోరు, చెన్నారావుపేట, అక్టోబర్ 24 : చెన్నారావుపేట శివారు ఈర్వతండా అంగన్‌వాడీలో అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో ఇద్దరు చిన్నారులకు “అన్నప్రాసన కార్యక్రమము” ఘనంగా నిర్వహించడం జరిగింది. గుగులోతు బాబు తండ్రి బిక్షపతి తల్లి అనిత కు మరియు మూడు శ్రీ సాన్విత్ తండ్రి లక్.పతి తల్లి అనూష లకు అన్న ప్రాసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అనంతరం “E.C.C.E డే” కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కార్యక్రమమును ఉద్దేశించి అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన మాట్లాడుతూ 6 నెలలు నిండిన పిల్లలకు తల్లి పాలతో పాటు అనుబంధ ఆహారాన్ని తప్పకుండా ఇవ్వాలని, అప్పుడే పిల్లలు సక్రమముగా ఎదుగుతారని, తల్లులు శ్రద్ధతో ప్రతి నెల తప్పనిసరిగా బరువు తూయించి పెరుగుదలను గమనించా లని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో గుగులోతు వీరమ్మ, గుగులోతు అనిత, మూడు అనూష, మూడు అనిత, లావణ్య, స్వప్న, శ్రీజ, ఇతర తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర ధరలు పైపైకి

- పేదోడి బతుకు భారం
- ఏం కొనాలి ...ఏం తినాలి.
- పెరుగుతున్న ధరలతో ప్రజలు సతమతం.

ఉద్యమపోరు, ఏన్కూర్, అక్టోబర్ 24 : ఎలినినో ప్రభావంతో బియ్యం ,నిత్యవ సర ధరలు, కూరగాయలు పెరగడంతో సామాన్యుల పై తీవ్రమైన భారం పడుతుంది. సామాన్యుడి బతుకు భారం అవుతున్న రోజులు ...ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి . మార్కెట్ వెళితే కూరగా యలు ముట్టుకుంటే షాక్ కొడుతున్నాయి. రోజు,రోజుకు పెరుగుతున్న ధరలు ఒకవైపు ,ఇంటి ఖర్చులు మరోవైపు ,పిల్లల చదువుల ఒక వైపు సామాన్యుడు పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక మాదిరిగా నెలకొంది. ప్రైవేట్ పనిచేసే కార్మికులు, చిరు ఉద్యోగులు, కూలీలకు ఆదాయం సరిపోక ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు.నెల వారి ఆదాయంలో నుంచి ఎంతో కొంత పొదుపు చేయాలన్న చేయలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం బియ్యం ధరలు 80 నుంచి 100 రూపాయల మధ్యలో కొనసాగుతుంది. నూనె ధరలు 160 నుంచి 200 రూపాయల వరకు ఉన్నట్లు సమాచారం. నిత్యవసర సరుకులు రోజు తీసుకోవాల్సిందే... కానీ ఈనాటి అధిక ధరలతో సరుకులు, కూరగాయలు పరిమితంగానే తీసుకోవలసిన పరిస్థితి. కూలీలు, ప్రవేట్ చిరు ఉద్యోగులు పరిస్థితి మరింత దారుణంగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలతో సామాన్యుడు బ్రతక లేని పరిస్థితి నెలకొందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.రాబోయే రోజుల్లో పేద ,మధ్య తరగతి కుటుంబాలు పరిస్థితులు మరింత దయనీయంగా ఉండబోతుందని , దీంతో ప్రస్తుత రోజుల్లో ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యం తో కాలం వెల్లదీస్తున్నామని పలువురు" నేటి శుభోదయ" తో తెలిపారు. ఇటీవల కాలంలోఏకంగా బియ్యం ధరలు 80 రూపాయల నుంచి 100 రూపాయల మధ్యలో ఉన్నట్లు సమాచారం. దీంతో సామాన్యుడు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రభుత్వం నిత్యవసర ధరలు, బియ్యం తో పాటు కూరగా యల ధరల పెరుగుదలకు కళ్లెం వేస్తారు ...లేదో వేచి చూడాలి.

సదాశివపేటలో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం ప్రారంభం

ఉద్యమపోరు, సంగారెడ్డి, అక్టోబర్ 24 : సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శ్రీ రామ కళామందిరం ఆధ్వర్యంలో ‘డాక్టర్ రామ్ మనోహర్ లోహియా - ఆరోగ్య జీవన్ సంస్థాన్’ సహకారంతో ఉచిత ప్రకృతి వైద్య శిబిరం ఘనంగా ప్రారంభ మైంది. అక్టోబర్ 24 (శనివారం) నుంచి అక్టోబర్ 29 (గురువారం) వరకు 5 రోజుల పాటు ఈ వైద్య శిబిరం కొనసాగనుంది.ఈ శిబిరంలో ప్రముఖ స్పెషలిస్ట్ థెరపిస్ట్ Th. డి.కె. వైష్ణవ్ (D.A.T., Acu M.D) ఆధ్వర్యంలో అక్యుప్రెషర్, సుజోక్, కప్పింగ్, వైబ్రేషన్ థెరపీల ద్వారా మందులు లేకుండానే సహజ పద్ధతుల్లో చికిత్స అందిస్తున్నారు. ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు ఉన్నవారి కోసం ప్రత్యేకంగా జర్మనీ టెక్నాలజీతో చికిత్స చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు. కీళ్ల నొప్పులు, మెడ నొప్పి, తుంటి నొప్పి, తలనొప్పి, అధిక బరువు, రక్తపోటు, థైరాయిడ్, ఎసిడిటీ, గ్యాస్ట్రిక్, పక్షవాతం, మూలశంక, వెరికోస్ వీన్స్, మానసిక క్షోభ, మధుమేహం, కన్ను-ముక్కు-చెవి సంబంధిత సమస్యలతో పాటు దాదాపు 100కు పైగా దీర్ఘకాలిక సమస్యలకు ఈ శిబిరంలో చికిత్స అందించను న్నారు.ఈ శిబిరం ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు, అలాగే సాయంత్రం 5:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 200/- మాత్రమే కాగా, 5 రోజుల పాటు వైద్యం ఉచితంగా అందించబడుతుంది. మోకాళ్ల నొప్పి, నడుము నొప్పి సమస్యలు ఉన్నవారు గతంలో తీయించుకున్న ఎక్స్‌రేలు (X-ray) ఉంటే వెంట తీసుకురావాలని సూచించారు. ఏ వయస్సు వారైనా ఈ శిబిరాన్ని సందర్శించి చికిత్స పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ కళామందిరం కమిటీ సభ్యులు రమేష్, పిల్లోడి విశ్వనాథం, శరత్ చంద్ర, గోవర్ధన్ రెడ్డి, కళ్యాణం బస్వరాజు తదితరులు పాల్గొన్నారు. వివరాల కోసం స్థానిక శ్రీ రామ కళామంది రంలో లేదా 9490784400, 9440494655. వారు పేర్కొన్నారు

మణికొండ–బుల్కాపూర్ నాలాను కాపాడుకుందాం

:బుల్కాపూర్ నాలా పరిరక్షణ సమితి సభ్యులు సీతారం ధూళిపాళ

ఉద్యమపోరు, రాజేంద్ర నగర్, అక్టోబర్ 24 : చెరువుల ఆక్రమణలు, పూడిక, సహజ నీటి ప్రవాహాలకు అడ్డంకుల కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని బుల్కాపూర్ నాలా పరిరక్షణ సమితి సభ్యులు సీతారం ధూళిపాళ తెలిపారు.అంతే కాకుండా కొన్ని ప్రాంతాల్లో 2,000 అడుగుల లోతు వరకు బోర్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.బుల్కాపూర్ నాలాను పునరుద్ధరించడం ద్వారా సహజ నీటి ప్రవాహాలను పునరుద్ధరించి,భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడటంతో పాటు భవిష్యత్తులో వరదల ముప్పును తగ్గించవచ్చు అని ఆయన వ్యాఖ్యానించారు. నాలా కనుమరుగు కాకముందే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు మనమంతా ఐక్యంగా డిమాండ్ చేద్దాం ప్రకృతిని కాపాడుదాం–మణికొండ భవిష్యత్తును రక్షించుకుందాం అని బుల్కాపూర్ నాలా పరిరక్షణ సమితి సభ్యులు సీతారం ధూళిపాళ తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

:కొలన్ సుభాష్ రెడ్డి.

ఉద్యమపోరు, రాజేంద్ర నగర్, అక్టోబర్ 24 : మాజీ మంత్రి,ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సూచనతో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో.. మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిల్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు.హైదర్ గూడలోని సుభాష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారి నేతృత్వంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్ల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సుభాష్ రెడ్డి ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.పట్టభద్రుల ఓటరు నమోదు పురోగతి,అర్హులైన ఓటర్ల గుర్తింపు,అవసరమైన పత్రాలు,నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.అలాగే తాగునీటి సమస్యలు,ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు.అర్హులైన పట్టభద్రులు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గడువులోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సుభాష్ రెడ్డి సూచించారు.ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోండి–మీ ఓటు హక్కును వినియోగించుకోండి అని పట్టపద్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ ముదిరాజ్,జాలిగం చిత్తారి,పోయిల జీవన్ దాస్,హైదరగూడ అధ్యక్షులు చెట్టిగారి నరేందర్ రావు (చిన్న),అత్తాపూర్ అధ్యక్షులు వనం శ్రీరామ్ రెడ్డి,మైలర్ దేవ్ పల్లి అధ్యక్షులు గుమ్మడి కుమార్,ఎడ్లకాడి సూర్యం,సదాల వెంకట్ రెడ్డి,తిరుపతి రెడ్డి,రాము యాదవ్,బంగి శ్రీనివాస్,ముకేశ్,లక్ష్మణ్,రాజేష్ యాదవ్,పచ్చ శ్రీనివాస్,అజయ్,నాయారణస్వామి,శ్రీవర్ధన్ రెడ్డి,క్రిష్ణ రావు,వాసు,అన్ని డివిజన్ల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్.కే. నగర్‌లో 31 మంది పట్టభద్రుల నమోదు

ఉద్యమపోరు, నేరేడ్‌మెట్, అక్టోబర్ 24 : హైదరాబాద్– రంగారెడ్డి– మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సూచనల మేరకు చేపట్టిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఐదో రోజు మల్కాజిగిరి డివిజన్ ఆర్.కే. నగర్‌లోని నేషనల్ హైస్కూల్‌లో శనివారం నమోదు శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 31 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా జగదీశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల ఓటు కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. నమోదు కోసం డిగ్రీ ధ్రువపత్రం, ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు సైజు ఫొటో తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.కే. నగర్ కాలనీ అధ్యక్షుడు సోమశేఖర్, కార్యదర్శి రవికిరణ్, గుప్తా, శ్యామ్, కాలనీ బృందం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నీలం సతీష్, నర్సింగ్, కె. శ్రీకాంత్, ఇస్మాయిల్, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట పట్టణ, రూరల్ బీజేపీ కార్యవర్గ సమావేశం.. ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక కార్యాచరణ

- పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు

ఉద్యమపోరు, వరంగల్, అక్టోబర్ 24 : భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ, రూరల్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్‌చార్జిలుగా దేవేందర్ రెడ్డి గారు, రంజిత్ గారు హాజరై పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠను మరింత పెంపొందించేందుకు ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీపై ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు.

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు పేర్కొన్నారు. పట్టణం, రూరల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ఎన్నికలకు సంబంధించి రూపొందించిన కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు నిర్దిష్ట బాధ్యతలు అప్పగించుకొని, సమన్వయంతో ముందుకు సాగినప్పుడే పార్టీ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లగలమని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల బాధ్యతలు, ప్రజా సమస్యలపై పోరాటం, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ నర్సంపేట పట్టణం, రూరల్ ప్రాంతాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం.. కార్యకర్తల సమన్వయమే బలం.. ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుదాం!

ఈ కార్యక్రమం లో....ఎమ్మెల్సీ కో-కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ మరియు రూరల్ అధ్యక్షులు గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్, నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు, మాజీ ఎంపీటీసీ రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి ,వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు శీలం సత్యనారాయణ, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జిరుపుల వీరన్న, సీనియర్ నాయకులు బాల్నే జగన్, కూనమల్ల పృథ్వీరాజ్, బీజేవైఎం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ ఆముదాల రమేష్ మరియు బిజెపి ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,కోశాధికారులు బిజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు మోర్చ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సహారా ఖాతాదారుల డబ్బులు వారి ప్రాణాలు పోయినంక చెల్లిస్తారా

- రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య డిమాండ్

ఉద్యమపోరు, నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, అక్టోబర్ 24 : దేశంలో 13 కోట్ల పేద మధ్యతరగతి ప్రజలు కాయకష్టం చేసి భవిష్యత్తులో అవసరాలకు పనికొస్తాయని కొండంత ఆశతో సహారా ఇండియా సంస్థలో పొదుపు చేసుకుంటే సహర సంస్థ ప్రజల్ని నిలువున మోసం చేసిందని సిద్దిపేట జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న సహారా బాధితులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి బాలయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేటి కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క సహారా ఖాతదారులు డబ్బులు చెల్లిస్తామని గత మూడు పార్లమెంటు ఎలక్షన్లో వాగ్దానాలు ఇచ్చి ఓట్లు వేయించుకున్న కేంద్ర ప్రభుత్వం ఈనాడు సహారా బాధితులకు నిలువునా మోసం చేసిందన్నారు 2023 జూన్ నెలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే డబ్బులు చెల్లిస్తామని మీడియా ముఖంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా గారు ప్రకటన చేస్తే దేశంలో కోటి 40 లక్షల మంది ఖాతాదారులు ఆన్లైన్ అప్లై చేసుకుంటే కేవలం 40 లక్షల మందికి కంటి తుడుపు చర్యగా కేవలం 9200 కోట్లు మాత్రమే ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేశారు ఇంకా చెల్లించవలసిన డబ్బులు రెండు లక్షల కోట్లకు పైగా ఖాతాదారులకు అందాల్సి ఉండగా గత సంవత్సరం నుంచి ఆన్లైన్ విధానం పనిచేయక ఖాతాదారులు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారు. పొదుపు చేసుకున్న డబ్బులు తిరిగి వస్తే ఇంట్లో పెళ్లిళ్లు చదువులు గృహ నిర్మాణాలు చేసుకుంటామని ఆశలు పెట్టుకుంటే ఆశలన్నీ కేంద్ర ప్రభుత్వం అడియాశలుగా మారుస్తున్నారు ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ముందుండి తీర్చాల్సిన ప్రభుత్వం కష్టాల్ని మరింత పెంచే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు రాష్ట్ర కోశాధికారి డి సుధాకర్ ఖాతాదారుల ఉద్దేశించి మాట్లాడుతూ ఇందులో పొదుపు చేసుకున్న వారంతా పేద మధ్యతరగతి ప్రజలు ఉన్నారని కేంద్ర ప్రభుత్వానికి వీరంతా ఓట్లు వేసిన వారినే కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని, కేంద్రంలో ఉన్న బడా వ్యాపారవేత్తలకు ఎన్నో సబ్సిడీలు ఇస్తూ లోన్లు మాఫీ చేస్తూ వారిని మరింత ధనవంతులను చేస్తుందని మండిపడ్డారు సహారా ఆస్తులన్నీ బడ వ్యాపారవేత్త అయిన ఆ దానికి తక్కువ రేటుకు అప్పగించి ఖాతాదారులకు అన్యాయం చేయాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు. పేదలు కష్టంతో వచ్చిన డబ్బులు పొదుపు చేసుకుంటే ఆ డబ్బుల్ని వారికి కాలయాపన ద్వారా చెల్లిస్తూ సి ఆర్ సి ఎస్ పోర్టల్ చైర్మన్ గారికి నెలకు 15 లక్షల రూపాయలు వేతనం తీసుకుంటున్నారంటే కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు ఉంది ప్రభుత్వ విధానం, ఖాతాదారునికి డబ్బులు రాక రోజు ఒకరు మరణిస్తుంటే వారి డబ్బులతో సిఆర్సిఎస్ పోర్టల్ నిర్వహణ కోసం నెలకు 84 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు కేవలం పేద ప్రజల రక్తంతో వచ్చిన డబ్బులు తప్ప మరొకటి కాదన్నారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ సహార ఇండియా ఆస్తులు ఐదు లక్షల కోట్లకు పైగా ఉన్నాయని ఆస్తులన్నీ ఆదాని అంబానీ లాంటి వారికి అప్పగించాలనే ఉద్దేశపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు,చిన్నచిన్న ఆస్తులన్నీ ఇప్పటికే బిజెపి ఎంపీలు నాయకులు అతి తక్కువ రేట్లకు కొనుగోలు చేసుకున్నారు ఇంకా కాలయాపన జరిగితే మరిన్ని ఆస్తులు కాలగర్భంలో కలిసిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు సాయికుమార్ మాట్లాడుతూ పేదల ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్నా నరేంద్ర మోడీ పేదవారికి కష్టాలు వచ్చినప్పుడు తీర్చడంలో విఫలమవుతున్నారని అన్నారు ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమ? ధనవంతుల ప్రభుత్వమ తేల్చు కోవాలని సూటిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పేదల కోసం ప్రభుత్వం ఉన్నట్లయితే వెంటనే దేశంలో 13 కోట్ల పేద మధ్యతరత్తుల డబ్బులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నేషనల్ బ్యాంకుల ద్వారా లేదా పోస్ట్ ఆఫీస్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు అనంతరం సిద్దిపేట జిల్లా కార్యవర్గాన్ని జనరల్ బాడీ ఎన్నుకుంది అధ్యక్షులు బిళ్ళం రంగారెడ్డి ఉపాధ్యక్షులుగా పల్లె మొహంకాలి, రొంపల్లి కనకరాజు ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి అశోక్ కుమార్ సహాయ కార్యదర్శి పబ్బ వెంకటేష్, తుమ్ జితేందర్ కోశాధికారి పొద్దుటూరి విజయకుమార్ సహాయ కోశాధికారి పబ్బ సంధ్య ఈ సమావేశంలో 100 మంది ప్రతినిధులు, వివిధ బ్రాంచీల నాయకులు శంకర్ వెంకటేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

బాధ్యతలు కొండంత పారితోషికం అంతంతే.

బీఎల్‌ఓల శ్రమకు తగిన గౌరవ వేతనం ఏదీ?

ఉద్యమపోరు, జన్నారం, అక్టోబర్ 24 : ఓటరు జాబితా సవరణ, ఎస్ఐఆర్ సర్వే తదితర ఎన్నికల విధులను నిర్వర్తిస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న తమకు తగిన గౌరవ వేతనం చెల్లించాలని జన్నారం మండలానికి చెందిన బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) కోరారు.ఈ మేరకు తహసీల్దార్ బక్కన్నకు తమ సమస్యలను వివరిస్తూ వినతి పత్రం సమర్పించారు.మంచిర్యాల జిల్లా, ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తాము ఉన్నతాధికారులు అప్పగించిన ప్రతి పనిని బాధ్యతగా పూర్తి చేస్తున్నామని బీఎల్ఓలు పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.2,500 చొప్పున చెల్లించారని, 2026 జూన్‌లో రూ.4,000 అందించారని తెలిపారు. అయితే,అదే సమయంలో దండేపల్లి మండలానికి చెందిన బీఎల్ఓలకు రూ.5,100 చెల్లించారని, ఈ వ్యత్యాసంపై స్పష్టత ఇవ్వాలని కోరారు.2025 నుంచి తమకు పారితోషికం అందలేదని, ముఖ్యంగా ఎస్ఐఆర్ సర్వే సమయంలో క్షేత్రస్థాయిలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ విధులను పూర్తి చేశామని వాపోయారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటరు వివరాల సేకరణ,సర్వే వంటి బాధ్యతలను నిర్వర్తిస్తున్న తమ కష్టాన్ని అధికారులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.తాము నిర్వర్తించిన విధులకు తగిన గౌరవ వేతనం మంజూరు చేసి, పెండింగ్‌లో ఉన్న పారితోషికాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో బీఎల్ఓలు డి. లక్ష్మి, రమాదేవి, వాణి, విజయలక్ష్మి, ఎస్. లక్ష్మి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం
ఆదివారం 25.10.2026

రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు పీఎం రాహత్ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 24 : రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించడంలో పీఎం రాహత్ పథకం కీలకంగా నిలుస్తుందని,దీనిని సద్వినియోగం చేసుకునేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.పీఎం రాహత్ (ప్రైమ్ మినిస్టర్ రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ హాస్పిటలిజేషన్ అండ్ అస్యూర్డ్ ట్రీట్మెంట్) పథకం అమలుపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సీ.ఎస్ సంజయ్ జాజు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో అత్యవసర వైద్యం అందించడం,ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రుల అనుసంధానం,నిధుల విడుదల ప్రక్రియపై చర్చించారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించడానికి పోలీస్ ఆమోదిత కేసులకు గరిష్టంగా 1 లక్షా 50 వేల రూపాయల వరకు పూర్తి చికిత్స అందించే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.ప్రమాదం తర్వాత బాదితుల ప్రాణాలు కాపాడేందుకు గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని,ఈ సమయంలో వేగంగా స్పందించాలని అన్నారు.ఈ పథకం సమర్థవంతమైన అమలు కోసం జిల్లా కలెక్టర్లు రహదారి భద్రత కమిటీలతో సమన్వయం చేసుకొని,జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని సూచించారు.ప్రమాదాల నివారణకు,బాధితుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయడానికి టీఎంఎస్ 2.0 పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు.జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా బాధితుల చికిత్స ఖర్చులను నేరుగా ఆసుపత్రులకు చెల్లించే విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.ప్రజలలో ఈ పథకంపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రతి జిల్లాలోనూ ఈ పథకం అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎస్ స్పష్టం చేశారు.వీసీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు పలు సూచనలు చేశారు.పీఎం రాహత్ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించి,వారి ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలన్నారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంబంధిత శాఖలు వెంటనే అప్రమత్తమవ్వాలని అన్నారు.నగదు బాదితుల సమాచారం అందుబాటులో లేని కారణంగా వైద్యసేవలు నిరాకరించకూడదన్నారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఉండి ప్రమాదాల వల్ల కలిగే ప్రాణ నష్టాలను తగ్గించాలని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు రాజాగౌడ్,భుజంగరావు,జిల్లా రవాణా శాఖ అధికారి రమేష్ రాథోడ్,వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు,జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్,ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ,ఈ-దార్ జిల్లా మేనేజర్ వర్ష నిహంత్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 24
తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రిగారు వెల్లడించారు.జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు భరోసా

ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

ల్యాబ్ టెక్నీషియన్లకు రీ ఓరియంటేషన్ శిక్షణ

ఉద్యమపోరు, వికారాబాద్, అక్టోబర్ 24, :
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్లకు మైక్రోస్కోపి ద్వారా రక్త పూతల నమూనాలను పరీక్ష చేసే విధానంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రతి పీ హెచ్ సి లోని ల్యాబ్ టెక్నీషియన్ లకు రక్తపూతల నమూనాలను తీసే టార్గెట్ ను యాక్టివ్ 10% కాగా,ప్యాసివ్ 15% తీయాలన్నారు.మలేరియా నిర్ధారణ కోసం తీసిన రక్త పూతలను జేఎస్బి 1 2 ద్వారా స్టేనింగ్ చేయాలని,నెలవారి రిపోర్టులను క్రమం తప్పకుండా డిఎంఓ కార్యాలయానికి తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో మొదక్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అజ్మల్,డీఎస్ఓ డాక్టర్ వెంకటేష్,ఏఎంఓ సలీం,సబ్ యూనిట్ అధికారులు,వివిధ పిఎస్సీల ల్యాబ్ టెక్నీషియన్లు హాజరయ్యారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఏడవ వార్షికోత్సవం

ఉద్యమపోరు, నిజామాబాద్ రూరల్, ధర్పల్లి, అక్టోబర్ 24 : ధర్పల్లి మండలం లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ఏడవ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు, భక్తులు ఘనంగా నిర వ్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ప్రత్యేక హోమం, అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వార్షికోత్సవానికి ధర్పల్లి మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు ఆర్యూర్ చిన్న బాల్‌రాజ్, సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఎజ్జ శ్రీకాంత్, సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా దుర్గామాత శోభయాత్ర

- మంచాల ఎస్ హెచ్ మధు దాద్ పల్లి గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ సన్నిధానంలో ప్రత్యేక పూజలు
- దాతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలకూరల శేఖర్ గౌడ్

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 : మంచాల మండలం దాద్ పల్లి గ్రామంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత శోభాయాత్ర కార్యక్రమనాకి హాజరైన మంచాల పోలీస్ స్టేషన్ సి ఐ ఏ మధు, ముందుగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మాట్లాడుతూ దుర్గామాత శోభాయాత్రను శాంతియుతంగా ఇలాంటి సంఘటనలు జరగ కుండా భక్తిశ్రద్ధల తోజరుపుకోవాలని అన్నారు. అనంతరం శోభాయాత్రలో పాల్గొని దుర్గామాతకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు దుర్గాదేవి శోభాయాత్ర డప్పుచప్పులతో డీజే సౌండ్ తో యువకుల ఆటపాటలతో దుర్గాదేవి శోభయాత్ర అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని దుర్గామాత శోభయాత్ర విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నర్సింగ్ వెంకటరమణ గౌడ్ ,పాలకూరల గ్రామశాఖ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ రాజు నాయక్ ,జాటోత్ రాజు నాయక్ మామిడిపల్లి శ్రీనివాస్ గ్రామపెద్దలు యువకులుతదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరి వర్ధంతి సభలను జయప్రదం చేయండి.

- సీపీఎం జిల్లా కార్యదర్శి బోడ సామెల్

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 : పేద ప్రజల హక్కుల కోసం ప్రాణాలర్పించిన సిపిఎం నాయకులు కామ్రేడ్ మహబూబ్ పాషా కామ్రేడ్ నరహరి గార్ల 37వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోడ సామిల్ పిలుపునిచ్చారు.శుక్రవారం సిపిఎం సోషల్ మీడియా సమావేశం పాషా నరహరి స్మారక కేంద్రం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి సామెల్ మాట్లాడుతూ... పేద ప్రజల హక్కుల కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి గార్ల స్ఫూర్తితో సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.ఆనాడు దున్నేవానికి భూమి కావాలని వెట్టి చాకిరి నశించాలని గ్రామాల్లో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.ప్రజా పోరాటాలు సహించని భూస్వాములు మతోన్మాదులు కక్షగట్టి పాషా నరహరి గార్లను అత్యంత దారుణంగా హత్య చేశారని వారిని భౌతికంగా లేకుండా చేసిన వారి ఆశయాలను ఎవరు చంపలేరన్నారు. వారి వర్ధంతి సభలను గ్రామ గ్రామాన నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు జగన్ పోల్కంపల్లి, పి. అంజయ్య, కరత్,యాదగిరి,విజయ్, కార్తీక్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A7716
ఉద్యమ పోరు
ప్రతి పదం పోరాట కదం
ఆదివారం 25.10.2026

మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం .

- రామంచ మహేందర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు

ఉద్యమపోరు, అక్కన్నపేట, అక్టోబర్ 24 : గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు నిన్న జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల పై నిజమేనా అర్హులకే ఇస్తామని చెప్పినప్పటికిని ఇందిరమ్మ కమిటీలో ఎంత మేరకు నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేశారు ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం మంత్రిగారు కాంగ్రెస్ కండువా కప్పు కుంటేనే ఇల్లు ఇస్తామన్నటువంటి సంస్కృతిని పల్లెల్లోకి తీసుకొచ్చిన ఘనత మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వచ్చేటువంటి నిధులను వాడుకుంటూ పేరేమో ఇందిరమ్మ చెప్పుకుంటూ మీరు చేస్తున్న వింత నాటకాలు ప్రజలు గమనిస్తున్నారు ఇల్లు లేని నిరుపేదలు మన మండలంలో చాలామంది ఉన్నారు కూలిన ఇల్లులు రేకుల ఇల్లులు ఉన్నవారిని కాదని కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తూ మీ క్యాంప్ కార్యాలయం నుండి వచ్చిన జాబితా అనే ఫైనల్ చేయాలనేటువంటి మీ ఆలోచనకు భారతీయ జనతా పార్టీతీవ్రంగా వ్యతిరేకిస్తుంది మండల స్థాయి అధికారులు కూడా మీ కార్యకర్తలు లాగానే మీరు భావిస్తున్నట్టు మేము అనుకుంటున్నాం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి నిజమైన అర్హులకు మాత్రమే ఇల్లు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం గతంలో గత ప్రభుత్వం చేసినటువంటి తప్పిదాలను మీరు చేస్తూ ఈరోజు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే టువంటి నిధులు వాడుకుంటూ ఇది రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పుకున్నటువంటి దౌర్భాగ్యా నికి దిగజారడం సిగ్గుచేటు రానున్న రోజుల్లో వారికి ఏ గదిలో పట్టిందో మీకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరిస్తావున్నాం

హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ గౌరవ ఓడితల సతీష్ కుమార్

ఉద్యమపోరు, అక్కన్నపేట, అక్టోబర్ 24 : పర్యటించిన సందర్భంగా, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కందుల రామ్ రెడ్డి అన్నగారి ఇంటి వద్ద అక్క న్నపేట నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నాకు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాలోతు బిల్లు నాయక్ గారు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెసరు సాంబరాజు గారు, మాజీ జెడ్పిటిసి భూక్యమంగా గారు, మాజీ జెడ్పిటిసి మాలోతు రామచంద్రనాయక్ గారు, పాల్గొన్నారు

రూరల్ ఎమ్మెల్యే ని కలిసిన టీఎన్జీవో పాలకవర్గం

ఉద్యమపోరు, నిజామాబాద్, అక్టోబర్ 24 : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు రేకులపల్లి భూపతిరెడ్డి ని క్యాంపు కార్యాలయంలో టీఎన్జీవో నిజా మాబాద్ జిల్లా పక్షాన మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపి,అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించగా..సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్,రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు గుడికందుల సంజీవయ్య,జాఫర్ హుస్సేన్,కో శాధికారి నిరంజన్ గౌడ్,టీఎన్జీవో అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్,నూత్ పల్లి మారుతి తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్టు శంకర్ గౌడ్‌ను తక్షణమే విడుదల చేయాలి

- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి. రామ్ చందర్
- అక్రమ అరెస్టులను ఖండిస్తూ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల నిరసన

ఉద్యమపోరు, వికారాబాద్, అక్టోబర్ 24 : జర్నలిస్టు శంకర్ గౌడ్‌ను తక్షణమే విడుదల చేసి, ఆయనపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలి స్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. శంకర్ గౌడ్ అరెస్టును వ్యతిరేకిస్తూ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు టి. రాంచందర్, కోశాధికారి ప్రశాంత్ కుమార్, గణపురం శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు సి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం, అరెస్టులకు పాల్పడటం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. వృత్తి నిర్వహణలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించి, వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.శంకర్ గౌడ్‌పై నమోదు చేసిన కేసులను పునఃపరిశీలించి ఉపసంహరించుకో వడంతో పాటు ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని, మీడియా స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు వెంకటేష్, షాబుద్దీన్, కృష్ణ, ఎం. రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పినపాక మండలంలో విద్యుత్ పొదుపుకు ప్రత్యేక కార్యాచరణ!

ఉద్యమపోరు, పినపాక, అక్టోబర్ 24 : రాబోయే రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందస్తు విద్యుత్ ఆదా చర్యలు చేపట్టిందని ఎంపీడీవో సంకిర్త్ ఒక ప్రకటన విడుదల చేశారు దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా భవనాలలో ఏసీ లను అవసరాల నిమిత్తం వాడాలని , అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్లను ఆపివేయాలని సూచించారు. ప్రతి ఆఫీసులో ఒక 'నోడల్ అధి కారి'ని నియమించాలి. నీటి లీకేజీలను అరికట్టి, ట్యాంకులు నిండగానే పంపులను ఆఫ్ చేయాలని, అనవసరంగా మోటార్లు నడపరాదని పేర్కొన్నారు పగటిపూట వెలిగే వీధి దీపాలను గుర్తించి ఆపివేయాలి ఎక్కువగా ఎల్ ఈ డి లైట్లను వాడాలని తెలిపారు. స్టార్ రేటింగ్ ఉన్న సాధనాలు వాడాలని, వాడని సమయాల్లో ఛార్జర్లు, టీవీల స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు.పాఠశాలలు, అంగన్వాడీలు లో సహజ గాలి, వెలు తురును ఉపయోగిస్తూ, బడి ముగిసే సమయానికి విద్యుత్ పరిక రాలన్నీ బంద్ చేయాలి.30 రోజుల ప్రణాళిక, ఆదేశాలు:సౌర విద్యుత్ ప్రోత్సాహం, ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ నియంత్రణ, వాట్సాప్/గ్రా మసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని అనవసర విద్యుత్ విని యోగాన్ని గుర్తించి, తరిగే చర్యలు చేపట్టి ఎంపీడీవో కార్యాలయా నికి నివేదిక సమర్పించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి."విద్యుత్ ఆదా – ప్రకృతి రక్షణ – మన భవిష్యత్ భద్రత" నినాదంతో ప్రజ లందరూ సహకరించాలని అధికారులు కోరారు.

నాణ్యతతో మూడు నెలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయాలి...

: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- ప్రతి రెండు, మూడు వారాలకు నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించాలి
- వైఎస్ఆర్ కాలనీలో ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్, ఇంటి పన్ను ధృవీకరణ పత్రం అందించాలి
- 2023లో మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరించాలి

ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 24 : నాణ్యతా ప్రమాణాలతో మూడు నెలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధి కారులను ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 8వ డివిజన్ వైఎస్ఆర్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో సుడా నిధులు రూ.1.30 కోట్లతో చేపట్టనున్న ఐదు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాలలో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు, మూడు వారాలకు ఒకసారి పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్షించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వైఎస్ఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం కొత్త విద్యుత్ మీటర్లు అందించేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కాలనీలో ఇళ్లలో నివసిస్తున్న వారికి ఇంటి పన్ను ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.ఎవరూ అక్రమంగా విద్యుత్ వినియోగించ కూడదని, ప్రతి ఇంటికి సరైన విద్యుత్ మీటర్ ఏర్పాటు చేయడంతో పాటు ఇంటి పన్ను ధృవీకరణ పత్రం కూడా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. కాలనీలో నివసించే ప్రతి ఒక్కరూ నిబంధనల ప్రకారం విద్యుత్ సేవలను వినియోగించుకునేలా చూడాలన్నారు.2023లో మంజూరైన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అంశాలపై సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదిత రులు పాల్గొన్నారు.

దుగినేపల్లి గ్రామస్థులకు ఇసుక ర్యాంపులో ఉపాధి కల్పించాలి

: బోడ రమేష్

- స్థానికులకు న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం

ఉద్యమపోరు,పినపాక, అక్టోబర్ 24 : దుగినేపల్లి గ్రామస్థులకు స్థానిక ఇసుక ర్యాంపులో ఉపాధి అవకాశాలు కల్పించి, వారి జీవనోపాధికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చేగర్శాల బస్టాండ్ సమీపంలో బోడ రమేష్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ నిరసన దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా బోడ రమేష్ మాట్లాడుతూ, దుగినేపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక ర్యాంపుల ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి లభించాలని, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. తమది ఎవరిపైనా వ్యక్తిగత వ్యతిరేకత కాదని, గ్రామస్థులకు న్యాయమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే ప్రజాహిత డిమాండ్ మాత్రమేనని స్పష్టం చేశారు.స్థానిక గ్రామస్థులకు ఇసుక ర్యాంపులో పట్టాలు కట్టే పనుల్లో ఉపాధి కల్పించే విషయంలో పారదర్శకమైన విధానం అమలు చేయాలని, అర్హులైన స్థానికులకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ఉపాధి అవకాశాల కేటాయింపులో ఎలాంటి వివక్షకు తావులేకుండా, గ్రామస్థుల అభ్యర్థనలను పరిశీలించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లు:- దుగినేపల్లి గ్రామస్థులకు ఇసుక ర్యాంపులో పట్టాలు కట్టే పనుల్లో ఉపాధి కల్పించాలి.- అర్హులైన స్థానికులకు పారదర్శకంగా, సమాన ప్రాతిపదికన పని అవకాశాలు కల్పించాలి.- ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి.- ఉపాధి అవకాశాల కేటాయింపుపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, న్యాయబద్ధమైన చర్యలు తీసుకోవాలి.- స్థానిక ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, గ్రామస్థులకు న్యాయం చేయాలి.గ్రామ ప్రజల హక్కులు, ఉపాధి, సంక్షేమం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తన పోరాటం కొనసాగిస్తానని బోడ రమేష్ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపిన దుగినేపల్లి గ్రామస్థులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలకు ప్రింటింగ్ మెషిన్ విరాళం

ఉద్యమపోరు, షాద్‌నగర్, అక్టోబర్ 24 : షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సుధీర్ ఆధ్వర్యంలో కమ్మరి శివకుమార్ ప్రాథమిక పాఠశాలకు ప్రింటింగ్ మెషిన్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధీర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడంలో దాతల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠశాలకు ప్రింటింగ్ మెషిన్‌ను విరాళంగా అందించిన కమ్మరి శివకుమార్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మంత్రి పొన్నం ప్రభాకర్ గారు డిప్యూటేషన్ను వెంటనే రద్దుచేసి

హుస్నాబాద్ లో విధులు నిర్వహించే విధంగా ఏర్పాటు చేయాలి

- భారతీయ కిసాన్ సంఘ ఇన్చార్జ్ తవ్వ వేణుగోపాల్ రెడ్డి







ఉద్యమపోరు, హుస్నాబాద్, అక్టోబర్ 24 : మున్సిపాలిటీకి అవసరం లేదా పని లేదా తెలియజేయాలి కమిషనర్ గారు గత రెండు సంవత్సరాల నుండి ఇక్కడ విధులు నిర్వహిస్తున్నట్టు ఇక్కడ మున్సిపాలిటీ నుండి జీతం తీసుకుంటూ సంగారెడ్డిలో విధులు నిర్వహిస్తుంటే ఇక్కడ అవసరం లేదా సిబ్బంది తక్కువ ఉండడంతో పని ఎక్కువ ఉన్నదని చెప్తున్న మీరే ఎట్లా డిప్యూటేషన్ పంపిస్తారో తెలియజేయాలి హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ గారు డిప్యూటేషన్నువెంటనే రద్దు చేసి హుస్నాబాద్ లో విధులు నిర్వహించే విధంగా యుద్ధ ప్రాతిపదికన చేయాలని హుస్నాబాద్ డెవలప్మెంట్ ఫారం అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కోరడం జరుగుతుంది

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా విదేశీ కరెన్సీ పట్టివేత

- ఇద్దరు ప్రయాణికుల నుంచి రూ.1.56 కోట్ల విలువైన డాలర్లు స్వాధీనం
- ట్రాలీ బ్యాగుల్లోని దుస్తుల మధ్య దాచి తరలింపు

ఉద్యమపోరు, రాజేంద్రనగర్, అక్టోబర్ 24 : శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అక్రమంగా తరలిస్తున్న భారీ విదేశీ కరెన్సీని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు.దుస్తుల మధ్య నల్లటి ప్లాస్టిక్ కవర్లలో అత్యంత చాకచక్యంగా దాచి తరలిస్తున్న రూ.1.56 కోట్ల విలువైన విదేశీ కరెన్సీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తనిఖీలు నిర్వహిస్తున్న కస్టమ్స్ అధికారులకు ఓ ప్రయాణికుడి కదలికలపై అనుమానం వచ్చింది.దీంతో అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా.. ట్రాలీ బ్యాగ్‌లోని దుస్తుల మధ్య నల్లటి ప్లాస్టిక్ కవర్లలో దాచి ఉంచిన విదేశీ కరెన్సీ వెలుగు చూసింది. ఆ ప్రయాణికుడి వద్ద రూ.63.62 లక్షల విలువైన విదేశీ కరెన్సీని అధికారులు గుర్తించారు.అనంతరం అతడు ఇచ్చిన సమాచారం మేరకు మరో మహిళా ప్రయాణికురాలిని కూడా అధికారులు తనిఖీ చేశారు. ఆమె వద్ద రూ.91.94 లక్షల విలువైన విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.మొత్తంగా పట్టుబడిన కరెన్సీ వివరాలుయూఎస్ డాలర్లు1,64,200మలేషియా రింగిట్లు: 3,773సింగపూర్ డాలర్లు:2 ..ఈ విదేశీ కరెన్సీని తరలించడానికి సంబంధించి ప్రయాణికులు ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు, అనుమతులు చూపించలేకపోయారు.దీంతో అక్రమ రవాణా కోణంలో కేసు నమోదు చేసిన అధికారులు..విదేశీ కరెన్సీతో పాటు వారు ఉపయోగించిన ట్రాలీ బ్యాగులను సీజ్ చేశారు.ఈ ఘటనకు సంబంధించి మరింత విచారణ కొనసాగుతోంది.

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల ఉచిత వైద్యం

- గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించాలి.. కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశం

ఉద్యమపోరు, మంథని/పెద్దపల్లి, అక్టోబర్ 24 రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లోనే వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పీఎం రాహత్ పథకం కింద అర్హులకు రూ.1.50 లక్షల వరకు ఉచిత చికిత్స అందేలా అన్ని ఆసుపత్రులు నమోదు కావాలని సూచించారు. శనివారం రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐడీఓసీ నుంచి పాల్గొన్నారు.ప్రమాద బాధితులకు సమీపంలోని ప్రభుత్వ, పథకం పరిధిలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో తక్షణ వైద్యం అందించాలని సీఎస్ స్పష్టం చేశారు. పథకం సమర్థ అమలుతో రాష్ట్రవ్యాప్తంగా ఏటా సుమారు రూ.100 కోట్ల ఆరోగ్యశ్రీ నిధులు ఆదా అయ్యే అవకాశం ఉందన్నారు.ప్రతి ప్రమాద కేసును ఈ-డీఏఆర్ పోర్టల్‌లో నమోదు చేసి, ఆసుపత్రులు టీఎంఎస్ 2.0లో వివరాలను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పోలీసు ధ్రువీకరణలు, క్లెయిమ్‌ల ఆమోదంలో జాప్యం లేకుండా చూడాలని, ఆసుపత్రులను సంబంధిత పోలీస్ స్టేషన్లతో మ్యాపింగ్ చేయాలని సూచించారు. ప్రమాద ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ ,రంగారెడ్డి , హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

- వివేకానంద నగర్ కాలనీలో నాలుగవ రోజు ఉచిత పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

ఉద్యమపోరు, గడ్డి అన్నారం, అక్టోబర్ 24 : గడ్డి అన్నారం డివిజన్‌లోని వివేకానంద నగర్ కాలనీలో మద్దెల సునీల్ బాబు, అధ్యక్షులు – గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ – రంగారెడ్డి – హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నాలుగవ రోజు కొనసాగుతోంది.ఈ సందర్భంగా మద్దెల సునీల్ బాబు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నవంబర్ 2023 నాటికి డిగ్రీ లేదా ఆపై విద్యార్హత పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నమోదు కార్యక్రమం ఉచితంగా నిర్వహించబడుతున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చందర్ యాదవ్, నవీన్ గౌడ్, మడ్లూరి శ్రీనివాస్, తూడి గోవర్ధన్, కుమార్, రవీందర్, సాయికుమార్ డింపు, నాగ మహేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు ప్రింటింగ్ మెషిన్ విరాళం

ఉద్యమపోరు, షాద్‌నగర్, అక్టోబర్ 24 : షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డులో స్థానిక కౌన్సిలర్ సుధీర్ ఆధ్వర్యంలో కమ్మరి శివకుమార్ ప్రాథమిక పాఠశాలకు ప్రింటింగ్ మెషిన్‌ను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధీర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడంలో దాతల సహకారం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠశాలకు ప్రింటింగ్ మెషిన్‌ను విరాళంగా అందించిన కమ్మరి శివకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అక్షిత కుటుంబాన్ని పరామర్శించిన తిలక్

ఉద్యమపోరు, ఖమ్మంటౌన్, అక్టోబర్ 24 : అమెరికాలో గుండె పోటుతో మరణించిన ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగుమతి శాఖ అధ్యక్షుడు నల్లమల ఆనంద్ గారి కుమార్తె కీర్తి శేషులు నల్లమల అక్షిత చిత్ర పటానికి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. నల్లమల కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోక సముద్రంలో ఉన్న ఆనంద్ ను ఆయన కుటుంబ సభ్యులను తిలక్ ఓదార్చారు. నల్లమల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఇంత చిన్న వయసులోనే అక్షిత మరణించడం పట్ల ఆవేదనను వ్యక్తం చేశారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, స్వర్గ ప్రాప్తి కలగాలని తిలక్ దేవుడ్ని ప్రార్థించారు.తిలక్ తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ భోజడ్ల సత్యనారాయణ డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు కూడా నల్లమల ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై విస్తృత ప్రచారం చేయాలి.

: మార్కెట్ చైర్మన్ లచ్చిరాం నాయక్.

- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.
- మాజీ మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్

ఉద్యమపోరు, ఏన్కూర్, అక్టోబర్ 24 : వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదు ప్రక్రియపై ఏన్కూరు మండల పరిధిలోని జన్నారం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జన్నారం, ఆరికాయలపాడు, నూకలంపాడు, జన్నారం ఎస్టీ కాలనీ గ్రామపంచాయతీలను కలిపి ఏర్పాటు చేసి, ఆయా గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, సర్పంచులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ... పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యంపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులకు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, వారందరూ ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకునేలా నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ కుమార్ మాట్లాడుతూ.... 2023 నవంబరు నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు అందరూ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లోని పట్టభద్రులను గుర్తించి, వారికి అవసరమైన సమాచారం అందించడం ద్వారా అర్హులెవరూ ఓటరు నమోదుకు దూరం కాకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ మేడా ధర్మారావు, సొసైటీ డైరెక్టర్ కొలబాల నరసరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, బత్తిని కొండయ్య, నూకలంపాడు సర్పంచ్ ఇంజన్ శేషగిరిరావు, గ్రామశాఖ అధ్యక్షులు, చిరంజీవి, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్స్ ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం

ఉద్యమపోరు, ఖమ్మం టౌన్ / బేతాళపాడు, అక్టోబర్ 24 : వైరా నియోజకవర్గం , జూలూరుపాడు మండలం, బేతాళపాడు గ్రామం లో ,వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు డిసిసి కార్యదర్శి గోపు రామకృష్ణ(ఆర్ కె) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్స్ MLC ఓటరు నమోదు కేంద్రాన్ని మండల పార్టీ అధ్యక్షులు *మాలోత్ మంగీలాల్ * ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు.ఈరోజు నుండి బేతాళపాడు లో ఓటరు నమోదు కేంద్రం అందుబాటులో ఉంటదని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మద్దిబోయిన నరసింహారావు,bla మద్దిబోయిన అంకమ్మరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల నరసింహారావు, గుగులోత్ రాంబాబు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

- పంచాయతీ కార్మికులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి
- ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు డిమాండ్

ఉద్యమపోరు, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 : ఇబ్రహీంపట్నం గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లాకార్యదర్శి గ్యార పాండు డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా డిపివో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్యార పాండు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12790గ్రామపంచాయతీలో 52, 000 మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని నిత్యం గ్రామాల్లో ప్రజల కు సేవలు చేస్తున్నారు2019 సంవత్సరంలో తీసుకువచ్చిన జీవో నెంబర్ 51మల్టీపర్పస్ విధానం పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాడుగా మారిందన్నారు.ప్రతీ కార్మికుడు అన్ని పనులు చేయాలనే నిబంధనతో అనేకచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేస్తామని ఎన్నికలకు మేని ఫెస్టోలో ప్రకటించింది.కానీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయటం లేదు.పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసిపిఆర్సిలో కూడా కార్మికులను గుర్తించాలని కనీస వేతనం30వేల రూపాయలు ఇవ్వాలన్నారు కారోపర్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని కార్మికుల అక్రమ తొలగింపుపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లాకమిటీ సభ్యులు పోచమోని కృష్ణ జగన్ పోల్కంపల్లి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ముత్యం సుజాత

ఉద్యమపోరు, జవహర్‌నగర్, అక్టోబర్ 24 : తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా మేడ్చల్ రూరల్ జిల్లా చంద్రపురి రెండో డివిజన్‌కు చెందిన ముత్యం సుజాత నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ ఆమెను అభినందించి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ముత్యం సుజాత మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో బాధ్యతలు అప్పగించినందుకు ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కైరా యాదగిరితో పాటు తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో దళిత, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తున్న యువకుడిపై కేసు నమోదు

: ఖమ్మం రూరల్ సిఐ

ఉద్యమపోరు, ఖమ్మం, అక్టోబర్ 24 : వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉద్యానవన శాఖ, సమాచార శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పాల్గొని గౌరీమాతకు పూజలు నిర్వహించారు. మహిళా ఉద్యోగినులు, మహిళా సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మన ఆచార వ్యవహారాలు, పండుగల విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పిల్లలకు బతుకమ్మ, దసరా పండుగల ప్రాముఖ్యతను వివరించి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేయాలని సూచించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బతుకమ్మలను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, శిక్షణ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, సత్తార్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా సమాచార అధికారి చెన్నమ్మ, సుధాకర్ లాల్, నర్సింహులు, పరిపాలన అధికారి పర్వీన్ బేగం, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హైతాబాద్‌లో భూ వివాదం నేపథ్యంలో హత్యాయత్నం

- తొమ్మిది మంది నిందితులు అరెస్ట్

ఉద్యమపోరు, షాబాద్, అక్టోబర్ 24 : షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలోని సర్వే నంబర్ 202 భూమికి సంబంధించి దీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదం నేపథ్యంలో, శుక్రవారం రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకన్న సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, హైతాబాద్ గ్రామంలోని మసీదులో చర్చలు జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల దర్యాప్తు ప్రకారం, చాంద్ పాషా, ఆయన కుమారులు సోహెల్, ఫైజల్‌లపై దాడికి ముందస్తు ప్రణాళిక రూపొందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్‌పై ఆయుధాలతో చేరుకున్న నిందితులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. ఈ ఘటనలో కత్తితో దాడి జరగడంతో పాటు వాహనాలు ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను షాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు కార్లు, ఒక మోటార్ సైకిల్, రెండు క్రికెట్ బ్యాట్‌లు, ఒక కత్తి, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

Printed, Published and Owned by Bandari Srujana, on behalf of Sri Venkateswara Printing Solutions, Editor - Bandari Sumanth, is responsible for news selection under PRB act
prgi.gov.in RNI.TGTEL/26/A7716, # 19-212/3-3A, Narsampet, Warangal, Telangana, India - 506132, Cell : 7569337969 Email:udyamaporu@gmail.com